AP 4PG 14 11 2024 THURSDAY qxp_Layout 1 14-11-2024 12:08 AM Page 2



## ఆకుల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు




యాడికి, నవంబర్ 13 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన ఆకుల నిర్మల ఆకుల సూర్యనారాయణ దంపతుల కుమార్తె వివాహ వేడుకలు తొండపాడు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యాడికి వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులైన స్వాతి యశ్వంతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, వార్డు సభ్యులు పేరం పరమేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోటా చౌదరి, సిమెంటు శివ, తాటి రాజా, ఆకుల సురేష్ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, నవంబర్ 13 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో కాకర్ల కృష్ణవేణి వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె వనుము పద్మ, భర్త వనుము సత్యనారాయణ, కుమార్తె లిఖిత వీరి కుటుంబము అగాపే వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. వీరు విజయవాడ అయితే ఉద్యోగరీత్యా గత 20 సంవత్సరాలుగా యాడికిలో నివాసం ఉంటున్నారు. ఎంతోమంది అగాపే ఆశ్రమానికి ఏదో ఒక విధంగా సహాయం చేయడం చూసిన వీరు, కీర్తిశేషులు కృష్ణవేణి జ్ఞాపకార్థమై ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులందరూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## నవంబర్ 14 నుండి 20 వరకు57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఉరవకొండ, నవంబర్ 13 (అనంత ప్రభ)

ఉరవకొండ శాఖ గ్రంథాలయం లో ఈనెల నవంబర్ 14 నుండి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా ఈరోజు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్స్ ను ఎంఈఓలు ఈశ్వరప్ప ఎంఈఓ 2 రమాదేవి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 14వ తేదీ ప్రారంభ వేడుకలు మరియు 15వ తేదీ పుస్తక ప్రదర్శన 16వ తేదీ గ్రంథాలయ ఉత్తమకారులను స్మరించుట 17 వ తేది గ్రంథాలయాల గురించి సెమినార్ 18 వివిధ అంశాలలో వ్యాసరచన పోటీలు 19 వ తేదీ మహిళా కార్యక్రమం20 వ తేది చివరి రోజు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

కావున ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా లైబ్రరియన్ ప్రతాప్ రెడ్డి ఎం ఈ ఓ లు ఈశ్వరప్ప, రమా దేవి కోరారు.

## అధికారపార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకొని గుత్తి కోటను అభివృద్ధి చెయ్యాలి.



ఉరవకొండ, నవంబర్ 13 (అనంత ప్రభ)

ఈ సందర్భంగా గుత్తి కోటసంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగి పద్దెనిమిది కిలోమీటర్ల కోటగొడ కలిగివున్న అతిపురాతనమైన కోటగోడ రాణి వాసాలు, ఏనుగు గుర్రపు శాలలు, కారాగారాలు, గుళ్ళు రంగమంటపాలు దాన్యగారాలు

వంటి అనేక కట్టడాలు 101 బావులు ఉన్నాయి

కోటపైన ఉన్నాయి కనుక ప్రభుత్వం చొరవచూపి అభివృద్ధి కి నిధులు కేటాయించాలి అన్నారు.కోటవద్ద హరిత హెూటల్ కోటపైకి రహదారి నిర్మిస్తే పర్యాటకులు రావడానికి ఉపయోగకరంగా ఉంటుంది .అలానే కనీస అవసరాలు అయిన నీళ్లు లైట్లు రహదారులు కోటవద్ద నిర్మించాలన్నారు.రాయలసీమ టూరిజాన్ని ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలన్నారు.గుత్తి కోట అభివృద్ధి గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హామీలు ఇచ్చిన ప్రకారం కోటపైకి రోప్వే వెయ్యాలన్నారు.పడిపోయిన పురాతన కట్టడాలను పునర్నిర్మాణం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి సలహాదారుడు గురుశంకర్ ఉపాధ్యక్షుడు కాశీరావు యువజనకార్యదర్శి కోటేశ్వరరావు లాయర్ ఓబులేసు అధ్యాపకుడు నాగేంద్ర హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో జాతీయ స్థాయికి ఎంపిక అయిన శ్రీవాణి విద్యార్థీ విద్యార్థినులు



తాడిపత్రి, నవంబర్ 13 (అనంత ప్రభ)

ఎస్ జి ఎఫ్ ఐ వారు నిర్వహించిన గేమ్స్ అండ్ స్పోర్ట్స్ తైక్వాండో విభాగం లో శ్రీవాణి విద్యాసంస్థలకి చెందిన ఎం.తబ్రేజ్ రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అలాగే వివిధ రంగాల్లో జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన టి.శృతి కీర్తన(వాలీబాల్),

చెస్ విభాగం లో పి.మోక్షిత్,డి.రిషిక్,వి.పి చక్రధర్ నాథ్ , సి.అనన్య,

తైక్వాండో విభాగం లో ఎన్. గౌతమ్,ఎస్.రోహిత్

స్కేటింగ్ విభాగం లోఎన్.కె.మనోహర్,ఎం.షర్మిల,

ఉజ్మల్ కేశవ నాయుడు,ఉమర్ ,చేతన్ మరియు జే.వీర మహీధర్(టేబుల్ టెన్నిస్),ముస్కాన్(బ్యాడ్మింటన్),బాలాజీ(బేస్ బాల్)అంతర్జాతీయ ఫిడే రేటింగ్ ప్లేయర్స్పి.హారిక , పి.మోక్షిత్,ఎస్.వి.కె.సుధీంద్ర,ఆర్.తేజస్విని

క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన శ్రీవాణి విద్యార్థీ విద్యార్థినులను అలాగే తాడిపత్రి లో జూనియర్ వింగ్ ఎన్ సి సి 2024 బ్యాచ్ శ్రీవాణి విద్యాసంస్థ నుంచి 6 ఆంధ్ర అమ్మాయిల బెటాలియన్ వారు 25 మంది విద్యార్థినులను ఎంపిక చేశారు (ట్రూప్ .నెం .123%గా%) పిల్లలందరినీ అభినందిస్తూ పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంచిన పాఠశాల యాజమాన్యం ను గౌరవ తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ జే.సి ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంగాధర్ , ఎం.డి కార్తీక్ ,ఇస్మాయిల్ గారు,బాలస్వామి గారు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మురు,అరవకూరు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం



కూడేరు, నవంబర్ 13 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కమ్మూరు, అరవకూరు గ్రామాలలో బుధవారం రోజున వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా విస్తరణ సేవలను ప్రతి రైతు గడపకు చేరే విధంగా రైతు సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, మరియు ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తూ, ఫలసాయాన్నీ పెంచడమే కాకుండా పండించిన పంటలను లాభసాటిగా అమ్ముకునే విధమైన ప్రధాన ఉద్దేశంతో రూపొందించబడిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ఈ రోజు కూడేరు మండలం లోని కమ్మూరు మరియు అరవకూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్

ఆద్వర్యం లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. ఖరీఫ్ సీజన్ వేసిన కంది లో చీడపీడల బెడద అధికంగా వున్నదృష్ట్యా సమగ్ర సస్యరక్షణ చర్యలు,

రబీ సీజన్ వేరుసెనగ, వరి లో మేలైన యాజమాన్య పద్ధతులు తెలియచేసారు.

కార్యక్రమం లో రాయితీ వేరుశెనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమం లో కమ్మురు, మాజీ సర్పంచి ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ రామచంద్ర,వన్నూరప్ప, అక్కులప్ప, జిలాన్ భాషా, ఈశ్వరయ్య,రమేష్, శ్రీరాములు ,శ్రీనివాసులు, సుబ్బరాయుడు,మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, పట్టు శాఖ , విహెచ్ఎ, పుల్లప్ప వి ఏ హెచ్ ఏ, రామాంజనేయులు, ఆర్ డి టి సిబ్బంది వనజ, పద్మవతమ్మ , మరియు అభ్యుదయ రైతులు ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారుల సమస్యను పరిష్కరించిన అధికారులు, నాయకులు



యాడికి, నవంబర్ 13 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని పిన్నేపల్లి రహదారిలో ఉన్న ప్రభుత్వ లేఅవుట్ గృహ నిర్మాణ లబ్ధిదారుల సమస్యను యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు అధికారులతో కలిసి పరిష్కరించారు. గత ప్రభుత్వంలో మంజూరైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణం కొరకు ఒక్కొక్క లబ్ధిదారు నుండి అదనంగా 35వేల రూపాయలు వసూలు చేసిన కాంట్రాక్టర్ గృహ నిర్మాణ పనులు సరిగా చేయలేదని, కాంట్రాక్టర్ నుండి 35000 రూపాయలను ఇప్పించవలనని పలుమార్లు లబ్ధిదారులు అధికారుల వద్ద మొర పెట్టుకున్న ఇంతవరకు ఫలితం లేదని లబ్ధిదారులు వాపోయారు, రుద్రమ నాయుడు మరియు హౌసింగ్ పిడి శైలజ, గుంతకల్ డి ఈ ఈ మధుసూధన రెడ్డి, ఏవో నాగేశ్వర్ రెడ్డి , రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ రాజ్ కుమార్, తదితర అధికారులు బుధవారం లబ్ధిదారులతో సమావేశమై గృహ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కాంట్రాక్టర్ తో సమావేశాన్ని నిర్వహించి కాంట్రాక్టర్ వద్ద నుండి 47 మంది లబ్ధిదారులకు ఇవ్వవలసిన మొత్తాన్ని ఇప్పిస్తామని గృహ నిర్మాణ లబ్ధిదారులకు హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైనది. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, హౌసింగ్ ఏఈ లోకేష్, గతంలో హౌసింగ్ ఏఈ గా పనిచేసిన ప్రశాంత్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## వైసిపికి 40 శాతం ఓట్లు వచ్చినప్రతిపక్ష హెూదా ఇవ్వని అధికార పక్షం

- సాంకేతిక కారణాలతో ప్రతిపక్ష హెూదా ఇవ్వని తెదేపా
- వందలాది వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టులు దారుణం
- రైతుల ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది
- రైతులకు ఇన్పుట్ సబ్సిడీని ప్రకటించండి మాజీ ఎమ్మెల్యే



కూడేరు, నవంబర్ 13 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా మొన్న జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీకి 40 శాతం ఓట్లు వచ్చిన ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా పెత్తనం చలాయించడం దారుణమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం సాయంత్రం అనంతపురం కేంద్రంలోని ఆయన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష హెూదాపై అహంకారపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియా కార్యకర్తలను వేధిస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళితే ప్రభుత్వ విధానాలను ఎండ గడతారని భయంతోనే సాంకేతిక కారణాలతో ప్రతిపక్ష హెూదాని తిరస్కరిస్తుందని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలతో నష్టపోయిన రైతులందరికీ ఉచిత పంటల భీమాను అమలులో చేయడంలో అలసత్వం వహిస్తోందని అదేవిధంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నీ ప్రకటించకపోవడంతో ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు కనిపిస్తోందని ఎంతసేపు ప్రతిపక్షంపై విమర్శలు చేయడానికి సమయం సరిపోయిందని పరిపాలనపై దృష్టి సాధించడం లేదని ఆయన అన్నారు. వందలాది వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై ఎటువంటి నోటుసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం, హింసించడం బాధ పెట్టడం, చాలా దారుణం అన్నారు.

## ఈనెల 16 న మాదిగల ఆత్మీయ సదస్సుకు తరలిరండి ఎమ్మార్పీఎస్ నాయకులు




శింగనమల , నవంబర్ 13 (అనంత ప్రభ)

నవంబర్ 16న అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్తు నందు జరుగు ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సుకు శింగనమల మండలంలోని ప్రతి పల్లె నుండి మాదిగలు తరలిరావాలని పిలుపునిస్తున్నాము. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శింగనమల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర మాదిగ, శింగనమల మండల ఇంచార్జ్ చిన్న జలాలపురం ఓబులేసు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్ ఆధారంగా త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కోణంలోనే ఈనెల 7 న ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన దళిత మంత్రుల ఎమ్మెల్యేల సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, త్వరలోనే ఒక కమిషన్ నియమించి నెలలోనే నివేదిక తెప్పించి, వర్గీకరణను జిల్లా యూనిట్ గా అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. గతంలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడు ఉంది. ప్రస్తుతం ఆయనే మళ్ళీ ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ఆయన ఆధ్వర్యంలో మాదిగ మాల తదితర ఎస్సీ ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు పవన్ కుమార్ మాదిగ, మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, విద్యార్థి నేతలు నందకిషోర్ మాదిగ, మహేష్ మాదిగ, శివ మాదిగ, దయాకర్ మాదిగ, రాఘవ మాదిగ, హరి మాదిగ, ఫణి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో మేము ఉన్నాము అంటూ భరోసా. బోయ నగేష్



అనంతపురం, నవంబర్ 13 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు నగరంలో యమ్. జి. కాలనీ (ఎర్రనెలకొట్టాలా )నందు బోయ నాగరాజు 80)అనారోగ్య రీత్యా మరణించడం జరిగింది. మృతి చెందిన బోయ నాగరాజుకు తెలుగుదేశం యమ్. యల్. ఏ. ఆదేశాల మేరకు మృతి చెందిన బోయ నాగరాజు వారి కుటుంబ సభ్యులకు తమ వంతుగా భూస్థాపితం చేయుటకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దగ్గుపాటి ఆఫీస్ పీవీ గిరి బళ్లారి ప్రెస్ రిపోర్టర్ క్రాంతి కుమార్ మరియు బోయ జయమ్మ కర్నూల్,బోయ నాగరాజు కర్నూల్,బోయ రాము, కాంట్రాక్ మాజీ కార్పొరేటర్ బోయ చంద్రమౌళి,బోయ చౌడయ్య,సీనప్ప గుడిపూడి, చాంద్బాషా,

బోయ నాగేష్,బోయ లక్ష్మి,ముబారక్ మైనార్టీ ,చిన్ని,వడ్డే నాగరాజు,మాలిక్ మైనార్టీ,సాకే మురళి,హర్షద్,సాకే రవి,

## రబీ 2024-25 కాలానికి రాయితీపై వేరుశెనగ విత్తనపంపిణీ



కూడేరు, నవంబర్ 13 (అనంత ప్రభ)

కూడేరు మండలం నందు రబీ సీజన్ 2024 -25 రైతులకు బుధవారం మండల తెదేపా నాయకులు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ ద్వారా కూడేరు రైతు సేవాకేంద్రం నందు రాయితీ వేరుశెనగ విత్తన పంపిణీ కూడేరు గ్రామపంచాయతీ సర్పంచి లలితమ్మ మండల వ్యవసాయ అధికారి విజయకుమార్,మండల అభివృద్ధి అధికారి కుళ్ళాయి స్వామి, ద్వారా పంపిణీ ప్రారంభించారు.మండల నాయకులు జయప్రకాష్ గౌడ్,శ్రీధర్ నాయుడు, బొమ్మయ్య, బాట వెంకటేసులు, భీమా, శివ శంకర్ నాయుడు, మసూద్, వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏ ఈ ఓ, శైలజ, సాజియ మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## కూడేరు మండల కేంద్రంలో తెదేపా సభ్యత నమోదు ను చేపట్టిన సర్పంచ్ లలితమ్మనాగరాజు



కూడేరు, నవంబర్ 13 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని బుధవారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో ఇంటింట సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో మండల కేంద్రంలోని విఘ్నేశ్వర కాలనీ, పార్క్ కాలనీ ల యందు జోరుగా తెదేపా సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.సర్పంచ్ మీనుగా లలితమ్మ తెదేపా సభ్యత నమోదు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు చేకూరుతాయని ప్రతి ఒక్కరు తప్పకుండా సభ్యత నమోదు చేసుకోవలని తెదేపా సభ్యత నమోదు ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు చంద్రన్న బీమా సౌకర్యం ఉంటుందని ఆమె అన్నారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ వెంట మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోటి దీపోత్సవ నిర్వహణ సమావేశానికి హాజరవుతున్న ఆర్డీవో



ఆత్మకూరు, నవంబర్ 13 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కార్తీక మాసం మూడో ఆదివారం సందర్భంగా కోటి దీపోత్సవ నిర్వహణ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి గురువారం ఉదయం 9 గంటలకు దేవస్థానము నందు జరుగు కోటి దీపోత్సవం ఉత్సవ నిర్వహన సమావేశాన్ని నిర్వహిస్తున్నారు . కావున మీడియా మిత్రులు , ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , భక్తులు మరియు ఆలయ సిబ్బంది అందరూ 9 గంటలకు హాజరు కావాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేసారు.

## బాలల దినోత్సవం నిర్వహించలేకపోతున్న తాడిపత్రిలోని కొన్నిపాఠశాలలు




తాడిపత్రి, నవంబర్ 13 (అనంత ప్రభ)

నవంబర్ 14, అనగా ముందుగా గుర్తుకొచ్చేది మన భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినం. ఆయనకు పిల్లలు, అన్న చాలా ఇష్టం వాడితో మాట్లాడాలన్నా చాలా ఇష్టం అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నారు, కానీ మన తాడిపత్రిలోని కొన్ని ప్రముఖ పాఠశాలల నందు బాలల దినోత్సవం ను నిర్వహించలేకపోతున్నారు కారణం, ఎల్లప్పుడూ విద్యనే, పాఠశాలలో వ్యాయామం లేదు డ్రిల్ లేదు . ఎల్లప్పుడూ విద్యనే ప్రొద్దున 8:30 నుంచి రాత్రి 8 వరకు ఒకే విద్యనే ఇది మన తాడిపత్రి విద్య పరిస్థితి